**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.19-11-2017.**

## "బాలల హక్కుల పరిరక్షణకై ప్రజా అవగాహన - చైతన్య వారోత్సవాలు" లో భాగంగా కవ్వత్తుల ర్యాలీ

ప్రతి సంవత్సరం నవంబర్-14 నుండి నవంబర్-20 వరకు బాలల హక్కుల పరిరక్షణకై ప్రజా అవగాహన చైతన్య వారోత్సవాలు జరుపబడతాయి. ఈ వారోత్సవాల సందర్భంగా పోలీసులచే రక్షించబడి, వివిధ పిల్లల సంరక్షణ కేంద్రాలలో చేర్పించబడిన పిల్లలు, పోలీస్ కమీషనర్ ఆఫీసునందు పోలీసు అధికారులకి కృతజ్ఞత తెలుపుతూ, ఈ రోజు "సురక్ష బంధన్" కార్యక్రమాన్ని మరియు కవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ.డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారిచేతుల మీదుగా పోరం చైల్డ్‌రైట్స్ కృష్ణాజిల్లా వారి ఆధ్వర్యంలో నగర పోలీస్ కమీషనర్ గారిచేతుల మీదుగా బాలల హక్కుల పరిరక్షణప్రజా అవగాహన - చైతన్య వారోత్సవాలు అనే పోస్టరును ఆవిష్కరించి ఆ పోస్టరుపై సంతకాలు శాకరణ నిమిత్తం పోలీసు కమీషనర్ గారు ఆ పోస్టరుపై తోలి సంతకంచేయించి బాలలు చేత పోలీస్ జాయింట్ పోలీస్ కమీషనర్ గారు వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో 150 మంది నవజీవన్, సి.ఎస్.ఐ అరుణోదయా, యస్.కె.సి.వి చిల్డ్రన్స్ ట్రస్ట్ బాలలు పాల్గోన్నారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీసుకమీషనర్ గారు వారిని ఆప్యాయంగా పలకరించి వారితో మాట్లాడుతూ అందరికీ శుభాకాంక్షలు తెలిపినారు. పోలీస్ అంటే బాలల మిత్రులు అని బాలల రక్షకులు అని ప్రతి పోలీస్‌స్టేషన్‌లో బాలమిత్రా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని మీకు ఏమైనా సమస్య వచ్చిన ఆ కమిటీలకు సమాచారం ఇవ్వచ్చునని తద్వారా సమస్యలను పరిస్కరించు కోవచ్చున వారికి తెలియచేశారు. ఈ సంర్భంగా అక్కడకు విచ్చేసిన బాలందరిని ఆడుతూ పాడుతూ బాగాచదువుకోని, సంతోషంగా ఉండాలని ఉన్నతస్థాయికి ఎదగాలి అని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితో పాటు, విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, అడ్మిన్ డిజిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి. రమేష్ బాబు గారు, విజయవాడ సిటి చైల్డ్‌లైన్ సిబ్బంది శ్రీ బారసౌరి, శ్రీ కోటేశ్వర రావు, శ్రీ కుమార్, శ్రీ అరవ రమేష్, ఇతర సిబ్బంది మరియు 150 మంది నవజీవన్, సి.ఎస్.ఐ అరుణోదయా, యస్.కె.సి.వి చిల్డ్రన్స్ ట్రస్ట్ బాలలు పాల్గోన్నారు.

--x--